# సత్యవాక్కు

# The Word of Truth

# మీకొక సదవకాశము!

క్రీస్తు సంఘములు సమర్పించుచున్న 'సత్యవాణి' యను రేడియో కార్యక్రమముద్వారా లక్షలాది ప్రజలు గొప్ప ఆత్మీయ మేలులను పొంది యున్నారు. మరికొందరు మేము ప్రచురించిన తెలుగు పుస్తకములద్వారా మేలుపొంది యున్నారు.

మీరు బైబిలు సత్యములను సులువుగా గ్రహించు నిమిత్తము మేము ముద్రించిన సత్యవాణి రేడియో ప్రసంగములు, తదితర పుస్తకములు 25 రకములు మావద్ద ఉన్నవి. అవియేగాక రాబోవు రెండు సంవత్సరములలోను సత్యవాక్కు మాసపత్రికను మీరు క్రమముగా పొందవలెనంటే ఈ దిగువ చిరునామాకు రూ 10/- లు మాత్రము పోస్టేజీ ఖర్చులకు పంపించి మీ పేరు నమోదు చేయించుకొనండి! మీ యింటిలో ఒక మినీ క్రైస్తవ గ్రంథాలయాన్ని తెరవండి !!

**SATYAVANI**
(P.O. Box 80) Seshagiri Rao St.
KAKINADA–533 004

గమనిక :- మీరు M.O. పంపునప్పుడు, మాకు ఉత్తరములు వ్రాయునప్పుడు, మీ అడ్రసులో మార్పు కలిగినప్పుడు మీ సత్యవాక్కు నంబరును మాకు తెలియచేయండి. ఇది అత్యవసరం !!

రాజన్ ఎలక్ట్రిక్ ప్రెస్, కాకినాడ.

# సత్యవాక్కు

## క్రైస్తవ మాసపత్రిక

పోస్ట్ బాక్స్ - **80,** కాకినాడ - **533 001**



ఎడిటర్ :
పి. ఘోట్

మేనేజింగ్ ఎడిటర్ :
జాషువా గూటం



సంచిక **6** | జనవరి **1984** | సంపుటి **4**


## సంపాదకీయము

### నేటి లోకము

### *( The World Today )*

మనం వార్తాపత్రికలలో చదువుచున్న దానిని బట్టి, రేడియో, టెలివిజన్లలో వినుచు చూచుచున్న దానినిబట్టి ఈ లోకమంతా విషాద ఘోరమైన పరిస్థితిలో యున్నది. నరహత్య, దొంగతనాలు, దోపిడీలు, లంచాలు, మానభంగాలు, అల్లరిమూకలు మొదలైనవెన్నో నేడు ప్రబలి యున్నాయి. యిది ఏ ఒక్క దేశానికి పరిమితమైనదే కాదు గాని, దేశాలన్నిటిలోను ప్రబలియున్న సంగతి. అంతర్జాతీయముగా విమానాలను దారి మళ్ళించడం, విద్రోహుల చర్యలు, యుద్ధాలు, అణుయుద్ధ ప్రమాదం మొదలగువాటినిగూర్చి మనం ఎరిగే యున్నాము. ఇదంతయు నిజంగా యేమీ ప్రోత్సాహజనకంగా లేదు.

ఈ లోకంలో రెండు విధాలుగా ప్రవర్తింపవచ్చును. దాన్ని గూర్చి వ్యతిరేక భావాల్ని కలిగి మనం సమస్తాన్ని వదలుకోవచ్చు. ఈవిధంగా నయితే సమస్య పరిష్కారమార్గాన్ని కనుగొనడం అట్లాంచి

మనమే సమస్యగా తయారగుదుము. సంతోషించడం మానివే
సణుగుచు, గొణుగుచు యుందుము. మనమే వెళ్ళి యెవరికైనా
సహాయం చేయడం గాక ఎవరైనా వచ్చి మనకు సహాయం చేయ
కోర్తాము. సోమరులమై మన భారాన్ని మనం వహించడం మా
వేస్తాము. ఒక వ్యక్తిగా లేక ఒక గుంపులోని వ్యక్తిగా ఈలోకంలో
సంగతులను మార్చడానికి చేసేదియేమీ లేదని మనం వాదించవచ్చు
ఈలోకం నాశనానికి పోవుచున్నది గనుక దాని నాశనంకొరకు మనమ
కనిపెట్టుచు యుండవచ్చు. అనేకులు నేడు అలాగే చేయుచున్నారు
ఈలోకం ఎదుర్కొనుచున్న సమస్యలలో అది యొకటి. ఈ లోకాన్ని
బాగుచేయడానికి సరిపడినంత మంది పనిచేయడం లేదు. రెండో
మనం ఈవేళనుగూర్చి గాని రేపటినిగూర్చి గాని చింతించక మ
జీవితాలను పూర్ణముగా జీవిస్తాం అని నిశ్చయించుకోవచ్చును.
లోకమంతా సమస్యలతో నిండి యున్నందువలన నిరీక్షణ కోల్పో
వలసిన పనిలేదు. ఈ లోకంలో సమస్యలు ఎప్పుడూ ఉంటూ
యున్నవి గాని అది జరిగిపోవుచున్నది. అయితే ఈలోకం మంచి
మారగలదనే నమ్మకం మనకి వుండాలి. ఇదంతా ఎక్కడ ఆరం
మౌతుంది? అది నాతోనే ఆరంభమౌతుంది. ఏది ఎలాగయినా
సరే ఎన్నడు ప్రయత్నించకుండుట కంటే ప్రయత్నించి విఫలమౌ
మంచిది.

క్రైస్తవులమైన మనకొక ప్రాముఖ్య పాత్ర ఈ లోకంలో
యున్నది. నేను రాజకీయాలనుగూర్చి గాని వేరొకదాన్నిగూర్చి గా
చెప్పుటలేదు. క్రైస్తవులు ఒక ప్రయోజనం కొరకు ఈలోకంలో
యున్నారు. మనం నిర్వర్తింపవలసిన ఒక ప్రయోజనం ఉన్నది.
సర్వోన్నత అధిపతియగు తండ్రియైన దేవునికి మనం ప్రతినిధులం
ఆయన ఈ లోకాన్ని, మానవజాతి నంతటినీ చేసాడు. ఆయన
సమస్తాన్ని తన అదుపులో ఇంకా ఉంచుకొనే యున్నాడు. ఆయనకు

పాలినిధ్యంవహిస్తుండగా ఈ లోకాన్ని మంచికొరకు మనం మార్చాలని ఆయన కోరుచున్నాడు. మనం పవిత్రమైన భక్తిగల జీవితం జీవించుటద్వారా యిది జరుగగలదు. నీతిగల జీవితంలో మేలు కలిగించే శక్తి యున్నది. దాన్ని అనేకులు మరచిపోతారు. దేవునికి విధేయులగుట, ఆయనకు నమ్మకముగా యుండుట, చట్టప్రకారం జీవించే పౌరులగుట, క్రైస్తవ గృహాలను కలిగియుండుట, మన కుటుంబ అవసరాలను తీర్చుట, అన్నిటిలోను నమ్మకముగా యుండుట, యితరులకు సహాయం చేయుటకు యత్నించుట, అవినీతిని వ్యతిరేకించుట ఇత్యాది సంగతులనుగూర్చి నేను చెప్పుచున్నాను. అవును అటువంటి జీవితం జీవించుటలో శక్తి వున్నది. అట్టివారు తమ చుట్టు యున్నవారికి మేలు కలిగిస్తారు. వారి ప్రభావం నిశ్శబ్దంగా యుండవచ్చు. అయినను సమయం వచ్చుసరికి అది ప్రజలను మార్చగలదు. అది వారి తలంపులను మార్చవచ్చు. వారి తత్వాన్ని, మాటలను, చేష్టలను వారి జీవితాన్నంతటిని మార్చగలదు. ఇటువంటి క్రైస్తవులు ఒక దేశంలో గాని, ప్రపంచంలో గాని సరిపడినంతమంది యున్నట్లయితే, వారి వలన కలిగే మంచి నంతటిని ఆలోచించుము. లోకమంతా క్రైస్తవులైపోతారని దీని యుద్దేశము కాదు. గాని ప్రజలలో ఎక్కువమంది క్రైస్తవులయ్యేకొలదీ వారియొక్క మంచి ప్రభావము తమ పొరుగువారిపై ప్రసరింపజేయబడతాది. కొంత కాలానికి లోకమంతటిపైనా వారి మంచి ప్రభావము గమనించబడతాది.

రెండవదిగా, ఈ లోకానికి అందించవలసిన వర్తమానాన్ని ప్రభువు మనకిచ్చాడు. మనం సర్వలోకానికి వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించాలని క్రీస్తుప్రభువు మనకాజ్ఞాపించాడు (మార్కు 16:15). మనం సర్వజనాంగములకు బోధించాలని ఆయన కోరాడు. (మత్తయి 28:19). దీన్ని ఎందుకు చేయమని ఆయన కోరుచున్నాడు! ఏలయనగా ఈ లోకం నశించిపోవుచున్నది, అది అంధ

కారంలో యున్నది. అది ఇట్టి స్థితిలో యున్నదని ఒప్పుకొ్
పోవచ్చు లేదా ఎరుగకపోవచ్చు. మానవుడు తాను నడువవలసిన
మార్గమును తానెరుగడని యిర్మియా ప్రవక్త చెప్పాడు (యిర్మియా
10:23). అయితే ఈ లోకానికి మనం అందించవలసిన దేమిటి? క్రీస్తు
సువార్త. సువార్త అనగా యేమిటి? క్రీస్తు మానవుల పాపముల నిమి
త్తం చనిపోయి సమాధిచేయబడి పునరుత్థానుడయ్యాడనే శుభ వర్త
మానం అది (1 కొరింథీ 15:1-4). మానవుడు రక్షించబడి నిత్య
జీవ నిరీక్షణను కలిగియుండగలడనే మంచివార్త యది. అయితే అ
మానవునికి వ్యక్తిగతంగా యేమి కలుగజేస్తాది? అది అతన్ని మా
స్తాది. అది తన పాపములనుండి, పాత అలవాట్లనుండి, పాత జీవిత
నుండి మార్చి క్రొత్తవానిగా, భక్తిపరునిగా నీతిమంతునిగా తయా
చేస్తాది. ఇది లోకాన్ని మంచికి ఎట్లు మారుస్తాది? పాపములో
అవినీతిలోను యున్నవారి సంఖ్య తగ్గుముఖం పడతాది గనుక యి
మంచికి దోహదమిస్తాది.

మరల, క్రైస్తవులుగా ఈ లోకంలో మనకున్న ప్రము
పాత్రను గమనించగలం. ఏలయనగా మనమే దేవునికి విధేయులమై
వారము, మనమే సువార్తను కలిగియున్నవారము, తత్ఫలితంగా
లోకానికి దానినందిచుటకు మనవైపే ప్రభువు చూచుచున్నాడు
అందువలన ప్రభువుకు, ఆయన సంఘానికి చెంది క్రైస్తవులమై యు
డుట ఒక గొప్ప ఆశీర్వాదము. అయితే దానితో బాధ్యతకూడ
యున్నది. ఈ లోకానికి ప్రభువు వర్తమానాన్ని తీసికొని వెళ్ళు
మన విధి. అందువలన ఈ లోకానికున్న నిరీక్షణ మనమే. ఈ లో
ప్రజలు తమ ఉనికికొరకు క్రైస్తవులు ఎంత ప్రాముఖ్యమో ఎరుగ
కున్నారు. మన ప్రాముఖ్యత ఎంతో వారెరిగినట్లయితే మన భద్రత
కొరకు వారే పాటుపడుదురు. వారు మన వర్తమానాన్ని అంగీక
రించకపోయినను, మనకు విజయం చేకూరునట్లు వారే ప్రయత్నిస్తారు

అయితే ప్రభువు పనిచేయుటకు ఆయన మనపైనే ఆధారపడి యున్నాడు. మనం నిరాకరించినా, లేదా విఫలమైనా యేమగును? దానికి మనం దేవునికి జవాబు చెప్పాల్సియున్నది. ప్రాముఖ్యముగా యితరులు నశిస్తారు. క్రైస్తవులు దేవుడు తమకిచ్చిన పనిని చేయకపోతే ఈ లోకం చివరకు నశిస్తాది.

క్రైస్తవులు శాంతిని ప్రేమిస్తారు. ఈ లోకంలో శాంతి సమాధానములను వారు కోరుదురు. క్రీస్తును వెంబడిస్తూ ఆయన వర్తమానాన్ని ఈ లోకానికి అందించడమే మనం చేయగలిగిన మంచిపని. క్రీస్తు సమాధానకర్తయగు అధిపతిగా ఈలోకానికి వస్తాడని ప్రవచింపబడింది (యెషయా 9:6). "సమాధానపరచువారు ధన్యులు; వారు దేవుని కుమారు లనబడుదురు" అని క్రీస్తు చెప్పాడు (మత్తయి 5:9). మీ శత్రువులను ప్రేమించుడి, మిమ్మును హింసించువారికొరకు ప్రార్థన చేయుడి యనికూడా ఆయన బోధించాడు (మత్తయి 5:44). ప్రభువు మనకిచ్చిన వర్తమానము కేవలము వట్టిమాటలు కాదు, క్రియాజనకము కానివి కాదు. అవినీతితో మిళితమైన క్రైస్తవ్యము యొక్క ప్రభావము వేరుగా యుండునుగాని నిజ క్రైస్తవ్యము బోధింపబడినప్పుడు, ఆచరించబడినప్పుడు కేవలం మంచినే కలుగ జేస్తాది. అది శాంతిని, సమాధానమును, స్వాతంత్ర్య మును యిస్తాది. మానవుడు జీవించడానికి, చనిపోడానికి ఒక కారణాన్ని, నిత్యజీవ నిరీక్షణను అది యిస్తాది. అన్నిటికంటె ఈ లోకానికి అత్యవసరమైనది అదే. ఈ లోకాన్ని మరిదేనికంటే అదే మంచికి మార్చగలదు.

గనుక మనం చేతులు ముడుచుకొని కూర్చొని ఈ దుష్ట లోకాన్ని గూర్చి సాకులు చెప్పకుండా యుందము. క్రైస్తవులవలె మంచిని జరిగించుటకు అన్ని సమస్యలను పరిష్కరిద్దాం. మనంబోధించే దాన్ని ఆచరిద్దాం. ఈ లోకాన్ని మంచిగా మారుద్దాం. అది మనకు, మనపిల్లలకు, మనపిల్లల పిల్లలకు మంచిగా యుండునట్లు మార్చుదాం

మనకు సమయము, తరుణము యున్నప్పుడు అట్లు చేయుటకు దేవుడు మనకు సహాయం చేయునుగాక.

---

## మనమేల ప్రార్థన చేతుము?

### *(Why Do we Pray ?)*

నీతిమంతుని (క్రీస్తువుని) మనఃపూర్వక ప్రార్థన అతి శక్తివంతమైనది. మానవుడు ప్రార్థన చేసినప్పుడు సృష్టికర్త దరికి చేరుకొంటాడు. అనంతునిలో లీనమగుటకు ప్రయత్నిస్తాడు.

రాజులకొరకు అధికారులకొరకు మనం ప్రార్థించాలని దేవుడు కోరుచున్నాడు. దుర్మార్గులైన పాలకులకొరకు ఎందుకు ప్రార్థించాలి! దానికి జవాబు: "మనము సంపూర్ణ భక్తియు మాన్యతయు కలిగి నెమ్మదిగాను సుఖముగాను బ్రదుకు నిమిత్తము" ప్రార్థించాలి (1 తిమో 2:1). అట్టి ప్రార్థనయొక్క నిజ శక్తిని మనం తెలుసుకొనుట అసాధ్యం. పాలకులనిమిత్తం పరిమితిలేని దేవునిని పరిమితిగల క్రీస్తువుడు ప్రార్థిస్తాడు. ఇహపరముల కలయిక సంభవించే తరుణం ప్రార్థన.

### విశ్వాసముతోయుండాలి

ప్రార్థన విశ్వాసముతో యుండాలి (యాకోబు 1:6). యేసు ఇట్లు చెప్పాడు: "మరియు మీరు ప్రార్థన చేయునప్పుడు వేటిని అడుగుదురో అవి (దొరికినవని) నమ్మినయెడల మీరు వాటినన్నిటిని పొందుదురు" (మత్తయి 21:22). విశ్వాసముతో ప్రార్థన చేయడం అంటే ఆయన చిత్తప్రకారం ప్రార్థనచేయుట. "రక్షింపనేరక యుండునట్లు యెహోవా హస్తము కురుచకాలేదు. విననేరక యుండునట్లు ఆయన చెవులు మందముకాలేదు" అని యెషయా ప్రవక్త చెప్పాడు (యెష 59:1). మనం పొగడే పదాలను వినియోగించాలని దేవుడు కోరుటలేదు. ప్రార్థన ఉపశమనం చేసేది కాదు గాని, క్రీస్తువుని జీవితంలో అదొ గొప్పశక్తి.

మానవులు చూడగలిగిన దానికంటే ప్రార్థనద్వారా ఎక్కువ పనులు చేయబడతాయి. మన ఆత్మలపైకి వచ్చే శత్రువు నెదుర్కొనే ఒక గొప్ప దుర్గమది. మానవుడు దేవునిదగ్గర లంగరు వేసుకొనే ప్రయత్నం ప్రార్థన.

## జ్ఞానం కొరకు అడగాలి

మోసముతో కూడిన ఈ ప్రపంచములో తన అడుగులను జాగ్రత్తగా నడిపించునిమిత్తము మానవునికి దేవుని జ్ఞానం అవుసరం. మనం దేవునిని జ్ఞానంకొరకు అడుగాలని యాకోబు చెప్పుచున్నాడు (యాకోబు 1:5, 6). అయితే బహు అరుదుగా మనుష్యులు దీని నడుగుదురు. వివిధ రకాలుగా అపవాది మానవుని పడద్రోయ జూచుచున్నాడు. మనం తగిన విధంగా అర్థం చేసుకోడానికి జ్ఞానం అత్యావుసరం. ఈ లోకం అంతా మోసకరం. యిది అపవాదికి బహు సారవంతమైన పొలం.

## ఒప్పుకోలు, క్షమాపణ

ప్రార్థన చేయుటకు దేవాలయమునకు వెళ్ళిన యిద్దరిని గూర్చి లూకా. 18:9-14లో వ్రాయబడియున్నది. అయితే పరిసయ్యుడు తన ప్రయోజనాన్ని మరచిపోయాడు. దేవునియెదుట తన గొప్ప చెప్పుకొంటూ తన సమయాన్ని వెళ్ళబుచ్చాడు. నేను పాపినని ఒప్పుకొనుచున్న సుంకరివలె తాను లేనందుకు కూడ అతడు దేవునికి వందనాలు చెల్లించాడు! ఆ పరిసయ్యుడు తన పాపాలను గూర్చి యేమీ ఎరిగినవాడు కాదు.

క్షమాపణ నడుగడానికి మనం తొందరపడుదుము గాని మనలో ఎంతమంది దేవుని యెదుట తమ పాపాలను ఒప్పుకొనుచున్నారు? తాను పాపం చేసానని యూదా ఒప్పుకొన్నాడు (మత్త 27:4). మన పాపమేమిటో దేవుడెరిగి యుండినను, ఒకడు తాను పాపం

చేసానని ఒప్పుకొనడంలో ఒక కారణం వున్నది. మనం చేసిన పాపు ఏదో మనస్సులో ఉంచుకోకుండగనే క్షమాపణ నడిగే అలవాటు మనకున్నది.

మన ఆరాధనలో ప్రార్థన ఒక అత్యవసరమైన భాగం. సాధారణంగా ప్రార్థనలు ఎక్కువసేపు ఉండనవసరం లేదు. ఒకోక్కసారి కొందరు తమ ప్రసంగాన్నంతా ప్రార్థనలోనే వల్లించేస్తారు. ప్రార్థనలన్నీ ప్రత్యేకమైనవే గనుక ప్రత్యేక ప్రార్థనలంటూ యేమీ ఉండనక్కర్లేదు. బైబిలులోని ప్రార్థనలను చదివితే వాటికి ప్రత్యేక కారణాలంటూ ఉన్నవని తెలుసుకోగలం. వినేవారు అర్థం చేసుకోలేని మాటలతో అవి నిండియుండలేదు. బహిరంగ ప్రార్థనలు అందరికీ వినబడేలా చేయాలి. తద్వారా ఆత్మలు పరలోకానికి పయనించగలవు.

## ప్రార్థన శక్తి

యేసుక్రీస్తు జీవితంలో ప్రార్థన ఒక శక్తి. ఆయన దినదినము ప్రార్థించేవాడు. గనుక మన జీవితం ప్రార్థన జీవితం కావాలి. కుటుంబ ప్రార్థనలు కుటుంబాన్ని గూర్చి యుంటాయి. పరిశుద్ధుల సభలో చే ప్రార్థనలు వివిధ విజ్ఞాపనలు కలిగి యుంటాయి.

మనము విసుగక నిత్యము ప్రార్థించాలని యేసు కోరుచున్నా (లూకా 18:1-7). పట్టుదలతో ప్రార్థన చేయడం అత్యవసరం. మన పట్టుదలతో ప్రార్థించాలిగాని వ్యర్థమైన మాటలు వచింపకూడదు "మీరు ప్రార్థన చేయునప్పుడు అన్యజనులవలె వ్యర్థమైన మాటలు వచింపవద్దు; విస్తరించి మాటలాడుటవలన తమ మనవి వినబడునని వారు తలంచుచున్నారు" అని యేసుప్రభువు చెప్పాడు (మత్తయి 6:7). గెత్సమనేలో యేసు చేసిన ప్రార్థన చిన్నదే. అయినను ఆ మాటలనే ఆయన తిరిగి పలికాడు. కాని సమస్తమును ఆయన చిత్తప్రకారము జరుగునట్లు దేవునికే వదిలివేయబడెను (మత్తయి 26 : 36-45).

మనుష్యులకు కనబడవలెనని పరిసయ్యులు పెద్ద ప్రార్థనలు చేతురు (మత్త 23 : 5).

## ముగింపు

ప్రార్థనలు శక్తిని ధైర్యాన్ని కలుగజేస్తాయి. విశ్వాసాన్ని బలపరుస్తాయి. ఈ లోక విచారములనుండి తొలగి ఆత్మీయ స్థితిలో కాలం గడపడానికి అవి దోహదమిస్తాయి. శోధనలలోను, బాధలలోను, కష్టాల్లోను ప్రార్థనలు మరింత బలాన్ని చేకూరుస్తాయి. "ఆయన మిమ్మునుగూర్చి చింతించుచున్నాడు గనుక మీ చింత యావత్తు ఆయనమీద వేయుడి" (1 పేతురు 5 : 7). ప్రార్థనలు అంతులేని దేవుని శక్తితో మనలను కలుపుతాయి.

— థామస్ R. బోలె.

---

## అతని కున్న దంతా క్రీస్తే

### ( *All he got was Christ* )

క్రైస్తవ్యమునుండి సాధు సుందర్‌సింగ్ సంపాదించిన దంతా క్రీస్తేయని చెప్పబడింది. అతడు సిక్కుల మతానికి చెందినవాడు. దాన్ని వదిలేయడం అంటే కుటుంబాన్ని, సాంఘిక ఘనతను, ధనార్జన కొరకున్న అవకాశాలన్నిటినీ వదిలేయడం అన్నమాట. అతడా మతాన్ని వదిలేశాడు.

అట్టి పరిస్థితుల్లోనే యున్నట్టి మరొక వ్యక్తి వెంటనే మనకు జ్ఞాపకం వస్తాడు. అపొస్తలుడైన పౌలు క్రీస్తుకొరకు ఈ లోకంలో యున్నదాన్నంతా కూడ వదిలేసాడు (ఫిలిప్పీ 3:4-6). అతడు విచారించాడా? లేనే లేదు! "అయినను ఏవేవి నాకు లాభకరములై యుండెనో వాటిని క్రీస్తు నిమిత్తము నష్టముగా ఎంచుకొంటిని" యని అతడు చెప్పాడు (ఫిలిప్పీ 3:7).

ప్రభువు కొరకు పౌలు చేసిన మనఃపూర్వక త్యాగము, తద్వారా అతనికి కల్గిన సంతోషము అతని వ్రాతలలో ప్రతిబింబించేది. క్రైస్తవ్యంనుండి అతడు పొందినదంతా క్రీస్తే. దానిలో క్షమాపణ సమాధానములున్నవి (కొలస్స 1:20-22). ఈ లోకంలోయున్న దంతా వాటిని కొనలేవు. వాటిని మనం సంపాదించుకోకపోతే ఈ లోకం అంతా వ్యర్థమే. మనమేమైనా పోగొట్టుకొంటే ప్రభువు వంద రెట్లు అధికంగా మనకు దయచేస్తాడు (మార్కు 10:30).

ఒకడు క్రీస్తులో సంపాదించుకొనే కుటుంబంకంటె పెద్దది, ప్రేమ గలది మరొకటి లేదు. దానిలో భద్రత యున్నది (మత్తయి 6:33; హెబ్రీ 13:5). ఘనతయున్నది (యోహాను 12:26) స్వాస్థ్య మున్నది (రోమా 8:17; గలతీ 3:29). దేవుని వారసులు పొందేదానితో పోల్చుటకు ఈ భూమిమీద యేమీ లేదు.

అంతేగాకుండా సమస్తజ్ఞానమునకు మించిన దేవుని సమాధానం మనకు దొరుకుతుంది (ఫిలిప్పీ 4:7). నిజమైన స్నేహితునితో స్నేహము (యోహాను 15:14; సామె 18:24), యేనిరాశలేని నిరీక్షణ మనకు దొరుకుతుంది (హెబ్రీ 6:18, 19). క్రీస్తులో లెక్కలేనన్ని యితర ఆశీర్వాదములను మనము పొందుదుము. క్రైస్తవ్యం నుండి నీవు పొందేదంతా క్రీస్తే అయితే నీవు నిజంగా ధనవంతుడవే!

—జిమ్ ఓ. కానర్.

---

## "దుఃఖాంతములు"

(లూకా 13:1-5, 31-35)

"మారుమనస్సు పొందని యెడల మీరందరును అలాగే నశింతురు" (లూకా 13:3).

పశ్చాత్తాపపడకుండా, దేవుని వాక్యాన్ని ఎల్లప్పుడూ తిరస్కరించే ప్రజల జీవితాలు దుఃఖంలో ముగుస్తాయి. జార్జి బెర్నార్డ్ షా

పర్రివాడుగా ఉన్నప్పుడు సువార్తను అపహసించేవాడు. పెద్దవాడయ్యేకొద్దీ సువార్తకు మరింత శత్రువుగా మారుతూ వచ్చాడు. తన మరణానికి 4 సంవత్సరాల ముందు తన దగ్గర ఉన్న బైబిలును ఒక వేలంపాటలో అమ్మేశాడు. ఆ బైబిలు మొదటి కాగితం మీద ఇలా వ్రాసుకొన్నాడు "ఆసక్తికోసం తప్ప, ఈ పుస్తకం అవాంఛనీయమైన సంపద. ఈ పుస్తకంనుంచి నేను విడుదల పొందాలి. దీనిని నాయింట్లో భరించలేను". అతను చివరికి ఎలాంటి నిరీక్షణ లేకుండానే చనిపోయాడని అతని మరణాన్ని గురించిన నివేదికలు తెలియజేస్తున్నాయి.

యేసుక్రీస్తు తన సమకాలికులను "చీకటి మీఆత్మలలో స్థిరపడక ముందే వెలుగును పొందండి" అని పదేపదే హెచ్చరించాడు. హేరోదును "ఆ నక్క" అని నీచంగా పిలిచాడే అని మనం ఆశ్చర్యపోవచ్చు. ఎవరిని గురించైనా ఇంత నీచంగా యేసు పిలవటం బైబిలులో ఇదొక్కటే. హేరోదుకు సత్యమంటే గిట్టదని, అతడు ఎంత మాత్రం సత్యాన్ని అంగీకరించడని యేసు తెలిసికొన్నాడు. బాప్తిస్మమిచ్చు యోహానును చెరసాలలో వేయించి, అతని తల నరికించి హేరోదు తన హృదయాన్ని కఠినపరచుకొన్నాడు. హేరోదు ముందు విచారణకు నిలువబడిన యేసు ఎందుకు మౌనంగా వున్నాడో దీనిని బట్టి అర్థం అవుతుంది (లూకా 23:9),

హేరోదు అతి నీచమైన అవసానదశలో పడ్డాడు. అతను మూఢత్వంలో, బాప్తిస్మమిచ్చు యోహానుకు చేసిన దానిని బట్టి వచ్చిన దేవుని దండనకు గురయ్యాడు. క్రీ. శ. 39 లో గాలికి పారిపోయాడు. రక్షణ పొందకుండానే చనిపోయాడు.

నీవు దేవుని పిలుపును తిరస్కరించి, మారుమనస్సు పొందక, విశ్వసించకపోతే నీవుకూడా దుఃఖాంతానికే వస్తావు.

"నన్ను మారుమనస్సు పొంద ప్రేరేపించు - నా పాపాలనిమిత్తం పశ్చాత్తాపం పడ్డానివ్వు నా పాపపు తిరుగుబాటునుబట్టి దుఃఖిస్తాను, ఏడుస్తాను. నమ్మి ఇక పాపం చెయ్యను."

"నీ పాపాలను ఎదుర్కొనటానికి నీవు ఇష్టపడనంతకాలం నీ పాపాలను నీవు దాచలేవు."

—N. రహంతుల్లా, నెల్లూరు.

---

విశ్వాసవీరులు-1

## హేబెలు
## (*Abel*)

"విశ్వాసమును బట్టి హేబెలు కయీనుకంటె శ్రేష్టమైన బలి దేవునికి అర్పించెను" (హెబ్రీ 11:4).

ఆదికాండము నాలుగవ అధ్యాయములో లిఖించబడి యున్న కయీను హేబెలు కథ అందరు ఎరిగినదే. హేబెలు గొర్రెల కాపరి, కయీను భూమిని సేద్యపరచేవాడు. ఒక్కొక్కడు దేవునికి తన యర్పణను తెచ్చాడు. కయీను పొలము పంటలో కొంత దేవునికి తెచ్చాడు. హేబెలు తన మందలో తొలుచూలున పుట్టిన వాటిలో క్రొవ్వినవాటిని తెచ్చాడు. దేనిని ఎట్లు దేవునికి అర్పించాలో బహుశః దేవుడు వారికి చెప్పాడు. ఏలయనగా "యెహోవా హేబెలును అతని యర్పణను లక్ష్యపెట్టెను; కయీనును అతని యర్పణను ఆయన లక్ష్యపెట్టలేదు" (ఆది 4:4, 5). దేవుడెందుకు అట్లు చేసాడు? ఏలయనగా దేవుడు చెప్పినదాన్ని హేబెలు చేసాడు గాని కయీను చేయలేదు. "నీవు సత్క్రియ చేసిన యెడల తలనెత్తుకొనవా?" యని దేవుడు కయీనను ప్రశ్నించాడు.

విశ్వాసవీరులు పట్టికలో హేబెలును గూర్చి ఎందుకు చెప్పబడింది? అతడు విశ్వాసమువలన కయీనుకంటె శ్రేష్ఠమైన బలిని

అర్పించాడు. గొర్రెపిల్ల నొకదానిని ఎందుకు అర్పించాలో హేబెలె గ్రహించుకొని యుండక పోవచ్చును. అయిననుసరే దేవునికి విధేయత చూపించుటకది అతనికి అడ్డు రాలేదు.

వేరొక పక్కన చూస్తే, దేవుడాజ్ఞాపించిననుసరే, కయీను తన యిష్టమువచ్చినట్లు పరివర్తింపవచ్చు ననుకొన్నాడు. కయీను నిష్కపట హృదయుడే కావచ్చును, తన యర్పణ దేవునికి ఇష్టపూర్వక మైనదేయని తలంచి యుండవచ్చును గాని దేవుడతన్ని బట్టి సంతోషించలేదు.

ఈ సందర్భాన్ని బట్టి మనం నేర్చుకోగల్గిన పాఠాలు యేమిటి? మొదటిది యేమంటే, హేబెలు విశ్వాసము అతని క్రియలలో కనబడింది. హేబెలుకు విశ్వాసమున్నదని మనకెలా తెలియును? ఏల యనగా దేవుడాజ్ఞాపించిన రీతిగా అతడు తన యర్పణము నర్పించాడు. చాలమంది దేవునియందు తమకు గొప్ప విశ్వాసమున్నదని చెప్పుకొంటారు గాని మనం వారి జీవితాలను పరికించినప్పుడు తమ విశ్వాసాన్ని నిరూపించే క్రియలేమీ కనబడవు. యాకోబు ఇట్లు చెప్పాడు: "ఆలాగే విశ్వాసము క్రియలు లేనిదైతే అది ఒంటిగా ఉండి మృతమైనదగును" (యాకోబు 2:17). విశ్వాసమున్నదని చెప్పుకొంటూ దాన్ని ధృవపరచే క్రియలను చేయనివారు తమ్మును తామే మోసగించుకొనుచున్నారు.

మనం నేర్చుకోగల రెండో పాఠం యేమంటే మానవునికి నిష్కాపట్యం మాత్రమే సరిపోదు. మనకేది సరియైనదని తోచునో దాన్ని కాదుగాని, దేవుడు చెప్పినదాన్ని మనం చేయాలి. క్రైస్తవులను హింసించినప్పుడు సౌలు నిష్కపటుడే, అయితే అతడు దేవుని సంతోషపెట్టాడా? కానే కాదు. అపొ. కా. 10వ అధ్యాయములో మనం కొర్నేలిని గూర్చి చదువగలం. అతడు భక్తిపరుడు, ప్రార్థనపరుడు. ప్రజలకు బహుధర్మము చేయువాడు. అతడు దేవునికి అంగీకార

యోగ్యుడా? కాదనే అర్థమగుచున్నది. ఎందుకంటే రక్షింపబడాలంటే యేమిచేయాలో తెలుసుకొను నిమిత్తము అతడు పేతురుకొరకు పంపించాడు. మన స్వజ్ఞానం కాదుగాని, దేవుని ఆజ్ఞలే మనకు పరలోక మార్గాన్ని చూపిస్తాయని మనం గుర్తుంచుకోవాలి.

—డేవిడ్ జాన్సన్.

---

## బైబిలును పఠించు విధానము

### (*How to study the Bible*)

యేసుయొక్క నిజ శిష్యునిగా ఉండవలెనంటే బైబిలును పఠించి, దానిని శిరసావహించుట ఆవశ్యకము. "మీరు నా వాక్యమందు నిలిచినవారైతే నిజముగా నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహించెదరు; అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును" (యోహాను 8:30, 31). ఏదైనా ఒక మొక్క సారమును తీసుకొని చేవదేరాలంటే నేలలో ఎట్లు నిలిచియుండాలో, అదేరీతిగా శిష్యుడును యేసుయొక్క వాక్కులందు నిలిచియుండవలెను. మనలో ప్రతి ఒకడు లేఖనములను పారాయణము చేయవలసిన కర్తవ్యమున్నదని పౌలు స్పష్టముగా బోధించుచున్నాడు. "దేవునియెదుట యోగ్యునిగాను సిగ్గుపడనక్కరలేని పనివానిగాను సత్యవాక్యమును సరిగా ఉపదేశించు వానిగాను నిన్ను నీవే దేవునికి కనబరచుకొనుటకు పఠనము చేయుము" (2 తిమోతి 2:15). దేవుడు మనకిచ్చిన సందేశమును సవ్యముగా అవగాహన చేసికొనుటకు ఈ క్రింది సూత్రములు దోహదకరముగా ఉండును.

### 1. ఏ చట్టము?

బైబిలునందలి ఒక లేఖనభాగమును గూర్చి ఆలోచించునపుడు అది పాతనిబంధనలోనిదా లేక క్రొత్త నిబంధనలోనిదా నిర్ధారించుము (హెబ్రీ 8:6-9 చదువుము). దేవుడు ఒకానొక కాలమందు ఆదాము

నోవహు, అబ్రాహాము మరియు మోషే వంటి పురుషులతో నేరుగా మాట్లాడెను. పిమ్మట దేవుడు తన ప్రజలతో ప్రవక్తలుద్వారాను, లిఖితపూర్వక పాతనిబంధన ద్వారాను మాట్లాడెను. తదుపరి ఆయన తన కుమారునిద్వారా మాట్లాడెను. గాని దేవుడు నేడు మనతో తన కుమారునియొక్క గ్రంధస్థ వాక్యముద్వారాను, ఆత్మావేశులైన క్రొత్తనిబంధన రచయితలద్వారా మాత్రమే మాట్లాడుచున్నాడు (హెబ్రీ 1:1, 2; 1 కొరింథీ 4:6; గలతీ 1:6–9). ఒక వాక్యభాగ మును పఠించేటప్పుడు, ఆ వాక్యము ఏ కాలమునకు చెందినదో ఆ విద్యార్థికి తెలిసియుండాలి. అది పితరుల కాలములోని వాక్యభాగమా? "పితరుడు" అనగా "పితృపాలకుడు". తొలి నరుడైన ఆదామునుండి మోషేవరకు ఈ యుగమే. లేక ఆ భాగము మోషే కాలము లోనిదా? మోషేనుండి అనగా యించుమించు క్రీ.పూ. 1500 సంవత్సరములనుండి క్రీస్తు మరణములో మోషే ధర్మశాస్త్రము సమాప్తి యగువరకు (కొలస్స 2:14) మోషే కాలము. లేక ఆ భాగము క్రైస్తవ కాలమును వర్తించునదియా? భూమిపై క్రీస్తు బోధింప మొదలుపెట్టినప్పడినుండి "క్రొత్తనిబంధనను" బయలుపరచుట ఆరంభించి, తన శిష్యులద్వారా బయలుపరచుటవలన సంపూర్తి చేసెను (యోహాను 16:12, 13; 2 పేతురు 1:3). ఈ మూడు కాలముల లోని దేవుని చట్టములయందుగల వ్యత్యాసములకు ఉదాహరణ: పితరుల కాలములోను, మోషే కాలములోను, జంతు బలులు, ధూపార్పణ, ఆరాధనలో వాయిద్య సంగీత సాధనముల వాడుక యుండెడివి. గాని అవి క్రైస్తవ కాలమందలి దైవారాధనలో లేవు. నేడు జీవించు చున్న వారందరు క్రైస్తవ కాలములోనే ఉన్నారు.

## 2. ఎవరు మాట్లాడుచున్నారు ?

ఒక లేఖన భాగమును పఠించునపుడు — "ఎవరు మాట్లాడు చున్నారు?" అనే విషయాన్ని గమనించాలి. యోబు 2:9 లో బైబిలు

యిట్లు చెప్పుచున్నది: "...దేవుని దూషించి, చచ్చిపో." మన మందరమును దేవుని దూషింపవలెనా? నిశ్చయముగా దూషింపవలదు. ఈ వచనములో అనాత్మావేశులైన ఒక స్త్రీ పల్కిన మాటలు ఆత్మావేశ రికార్డులో ఉన్నాయి. ఆదికాండము 3:4 లో "మీరు చావనే చావరు" అని సాతానుడు ఆడిన పచ్చి అబద్ధము ఆత్మావేశ రికార్డులో ఉన్నది. తక్కిన వాక్యభాగములలో కూడ అది ఎవరు మాట్లాడుచున్నారో లేక ఎవరు వ్రాయుచున్నారో తెలిసికొనుట మిక్కిలి సహాయకరముగా యుండును. గొర్రెల కాపరియైన దావీదు 23వ కీర్తన వ్రాసాడు. తన విశ్వాసము నిమిత్తము ఖైదీయైన పౌలు దైవ కవచమును గూర్చి వ్రాసాడు. బహుశః పౌలు సంకెళ్ళతో బంధింపబడి కవచములను ధరించిన రోమను సైనికులతో ఎక్కువ సమయాన్ని గడిపెనేమో. పరిశుద్ధాత్మనిచే నిజముగా నడిపింపబడిన వారి వలన బైబిలు వ్రాయబడెను (2 తిమోతి 3:16, 17; 2 పేతురు 1:20, 21).

## 3. అది ఎవరితో చెప్పబడి యున్నది?

"అది ఎవరితో చెప్పబడియున్నది?" లేక "అది ఎవరికి వ్రాయబడి యున్నది?" అనే సంగతిని ఆలోచించాలి. అపొ. కార్యములు 2 లో, యేసుక్రీస్తును సిలువవేసిన ప్రజలతో పేతురు మాట్లాడుచున్నాడు (36 వచనము). అతడు వారికి - రక్షణ పొందాలంటే వారేమి చేయాలో చెప్పుచున్నాడు: "మీరు మారు మనస్సు పొంది, పాపవిముక్తికై ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి. అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురు" (అపొ.కా.2:38). యోహాను వ్రాసిన మొదటి లేఖలో, అపొస్తలుడైన యోహాను వెలుగులో నడవవలసిన (1:7) తన క్రైస్తవ సోదరులకు వ్రాయుచున్నాడు (2:7). వారి పాపములు క్షమింపబడుటకు వారేమి చేయవలసి యున్నదో వారికి చెప్పుచున్నాడు: "మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల ఆయన నమ్మదగినవాడును, నీతిమంతుడును

గనుక ఆయన మనపాపములను క్షమించి, సమస్త దుర్నీతి నుండి మన లను పవిత్రులనుగా చేయును" (1 యోహాను 1:9). పైన పేర్కొన్న ఒక వచనములో, పేతురు రక్షింపబడినవారితో మాట్లాడుచు - మారు మనస్సు నొంది బాప్తిస్మం (ముంచుట) పొందుటవలన వారి యొక్క గత పాపములన్నియు క్షమింపబడునని చెప్పుచున్నాడు. మరొక వచన ములో యోహాను రక్షింపబడిన వారితో - బాప్తిస్మం పొందిన తరువాత వారు చేసిన పాపములు క్షమింపబడుటకు ఏమిచేయాలో చెప్పు చున్నాడు. లేఖనములను మనకు వర్తింపజేసుకొనే ముందు, అసలు అవి ఎవరితో చెప్పబడినవో లేక ఎవరికి వ్రాయబడినవో ముందుగా నిశ్చయించాలి.

## 4. ఆ సందర్భము ఏమిటి ?

మనము ఒక వచనము యొక్క సందర్భాన్ని కూడా అవగాహన చేసుకొనాలి. "సందర్భము" అనగా ఆ వచనమునకు ముందు వెనుక యున్న వచనములతో గల సంబంధమును తెలిసికొనుటయే. ఒక వార్తాపత్రికను చదువుచున్నప్పుడు ఒక పేజీలోని ఒకమాటను తీసి ని మరొక పేజీలో యున్న సంబంధములేని వాక్యమునకు కలుపుట వ్యముకాదు. నీవు ఒక పేజీలోని ఒకని పేరును తీసుకొని మరొక పేజీలో యున్న అగ్ని ప్రమాదపు ఉదంతములో ఇమిడ్చిన యెడల లా తప్పుడు ముగింపుకు రాగలవు. ఒక బైబిలు వచనాన్ని సందర్భ రహితముగా పఠించని యెడల అలాంటి సమస్యలే తలయెత్తగలవు. ఒక విద్యార్థి సర్వసత్యాన్ని పొందునట్లు చదువలేకపోవచ్చును. దీనికి ఒక ఉదాహరణ అపొ. కా. 16:19-34 లో కనబడుచున్నది. పౌలు సీలలు ప్పి చెరసాల అధికారిని మార్చిన సంఘటన అది. "అయ్యలారా, ణ పొందుటకు నేనేమి చేయవలెను?". అప్పుడు వారిట్లు జవా చిరి: "ప్రభువైన యేసుక్రీస్తు నందు విశ్వాసముంచుము; నీవును యింటివారును రక్షణ పొందుదురు" (30, 31 వచనములు). చదువరి

మిగిలిన సందర్భమును పట్టించుకొనకుండ 31 వ వచనముతో చదువుట
మానివేసినచో, ఆ చెరసాల అధికారి యొక్క రక్షణలో బాప్తిస్మం
కూడ ఒక భాగమని అతడు నేర్చుకొనలేక పోవును. ఆ సందర్భమును
చదువుము, మరి ముఖ్యముగా 33 వ వచనము చదువుము.

## 5. చదువుము, చదువుము, చదువుము

లేఖనములను పఠించుచున్నప్పుడు, ఒక వచనమును ముమ్మా
చదువుట ప్రయోజనకరముగా యుండును. మొదటిసారి దానిని చదు
వుము, నెమ్మదిగా చదువుము. ఆ వచనోద్దేశముపై మనస్సు లగ్నము
చేయుము. అది కఠినమైన గద్దింపా లేక మధురమైన వాగ్దానమా!
రెండవసారి నీవు దానిని చూడుము. వివరణపై ధ్యానముంచుము
పైన చెప్పిన సలహాలను గమనించుము. ఆ వాక్యభాగము రద్దుచేయ
బడిన పాత నిబంధనలోనిదా? (హెబ్రీ 8:6-9; ఎఫెసీ 2:14, 15
కొలస్స 2:13, 14; రోమా 7:6). లేక నేడు సర్వదేశములకు వర్తించ
క్రొత్త నిబంధనలోనిదా? ఎవడు మాట్లాడుచున్నారు? అతను ఎ
రితో మాట్లాడుచున్నాడు? దాని సందర్భమేమిటి? అటుపిమ్మట,
సందేశము నీకు వర్తించేదైతే నీకు అన్వయింప జేసుకొనుటకు మూ
సారి చదువుము. అది వాస్తవమైతే దాన్ని విశ్వసించు. అది ఆజ్ఞయై
లోబడు. వాగ్దానమైతే నమ్ము.

బెరయలో యున్న యూదులను గూర్చి యిట్లు వ్రాయబడింది
"వీరు థెస్సలోనీకలో ఉన్నవారికంటె ఘనులై యుండిరి. గనుక
క్తితో వాక్యమును అంగీకరించి, పౌలును సీలయును చెప్పిన సంగతు
ఆలాగున్నవో లేవో అని ప్రతి దినమును లేఖనములు పరిశోధించు
వచ్చిరి" (అపొ. కా. 17:11). నీయొక్క లేఖనాన్వేషణ చాతుర్య
మును పదునుపెట్టుకొలది, నీవింక ఘనుడవు కాగలవు. నీవు బైబిలు
పఠనము చేయుచుండగా దేవుడు నీకు తోడై యుండును.

—మార్క్

# విచిత్ర విశ్వం.

మనం నివసించుచున్న ఈ భూమిని గురించి మొదటినుండి అనేక పరిశోధనలు జరిగినవి, ఇప్పటికిని జరుగుచునే యున్నవి. అయితే ఈ భూమి గుండ్రంగా ఉందని అది తనచుట్టూ తాను నిర్దిష్టమైన వేగముతో పయనించుచున్నట్లు శాస్త్రజ్ఞులు పరిశోధనలలో తేల్చారు.

ఇందు ఆశ్చర్యకరమైన, వింతైన విషయం ఏమిటి అంటే మనం, మన పితరులు పుట్టక ముందునుండి కూడా గంటకు వెయ్యి మైళ్ళ వేగంతో ఈ భూమి పయనించుచునే యున్నది. అయితే ఇంత వేగముతో తిరుగుచు ప్రయాణము చేయుచున్నను, దానిపై నివసించు ప్రాణకోటికి ఏమాత్రము అసౌకర్యము కలుగకుండా అది తయారు చేయబడెను. ముఖ్యంగా మానవులు తమ దైనందిన జీవితములో భూమియొక్క గమన వేగంలో తప్పనిసరిగా పాలుపొందు చున్నారు. అయితే అలాంటి పరిస్థితులలో నిద్రించుచున్నను, ప్రయాణం చేయుచున్నను, పనిచేయుచున్నను, మోటారు వాహనాలలో అధిక వేగంతో పయనించుచున్నను మానవులు భూమియొక్క వేగమునకు గురి అవుతున్నారు. అయిననూ క్షేమముగానే జీవించుచున్నారు. ఏ అపాయం జరుగుట లేదు.

ఇది అంతయు చదువుతుంటే భయంకరముగాను మహా అద్భుతముగాను ఉన్నదికదా. దీని సృష్టికర్త ఎవరు? "ఆకాశములకు సృష్టికర్తయగు యెహోవాయే దేవుడు; ఆయన భూమిని కలుగజేసి దాని సిద్ధపరచి స్థిరపరచెను. నిరాకారముగా ఉండునట్లు దానిని సృజింపలేదు, నివాస స్థలముగునట్లు దానిని సృజించెను" (యెషయా 45:18).

ఇంకనూ ఆలోచించి నట్లయితే ఈ భూమి ఒక పెద్ద గడియారము వలె క్రమముగా పయనించుచున్నది. మానవుడు తయారుచేసిన ఎంతో ఖరీదైన గడియారములు కొన్ని సెకండ్లు ఎక్కువ అయినను, తక్కువ అయినను తిరుగును. కాని ఇంత పెద్దభూమి క్రమబద్ధముగా

తిరుగుటవలన రాత్రి పగలు సమాన సమయములలో కలుగుచున్నవి. అందుకే దేవుని యొక్క పనిని "పగటికి పగలు బోధ చేయుచున్నది. రాత్రికి రాత్రి జ్ఞానము తెలుపుచున్నది" (కీర్త 19:2).

ఈప్రక్రియలన్నిటిని భూమి దేనిని ఆధారముగా చేసుకుని చేయుచున్నది? ఇంత బరువైన భూమిని ఎవరైనా మోయుచున్నారా! అని ప్రశ్నించినట్లయితే దీనికి జవాబుగా బైబిలు భూమి కేవలము శూన్యంపై వ్రేలాడుచున్నట్లు తెలుపుచున్నది (యోబు 26:7). ఈ విషయము మన శాస్త్రజ్ఞులు కూడా ధృవపరిచారు గాని ఈవిషయం క్రీ॥ పూ॥ 1700 సం॥ క్రితమే బైబిలునందు వ్రాయబడెను.

మనలో మాట :

మనం నివసించు ఈ ధరణిని ఇంత విచిత్రముగా తయారుజేసి క్రమబద్ధంగా నడువమని మనకు అందజేసిన, సర్వజ్ఞాన సంపూర్ణుడైన, సర్వ శక్తిమంతుడైన దేవునికి ఎప్పుడైన కృతజ్ఞత తెలియ జేసావా!

జీవరాసులు ఉన్నా, జ్ఞానం, భావలు, తెలివి లేని ఈ సృష్టిలో ఒక భాగమైన భూమి ఆయన చెప్పినట్టు తు॥చ॥ తప్పకుండా ఆయన గొప్పతనాన్ని వివరించుచుచూ ఉన్నా, జ్ఞాన వివేకములు తెలిసిన మానవుడు మాత్రం ఆయన చెప్పినట్లు కనీసం నడవలేక పోవటం చాలా విచారకరం.

ఇలాంటి విచిత్ర విశ్వసృష్టికర్త యొక్క ఉనికిని తెలుసుకొనుటకు మీ బైబిలు చదవండి, మీ దగ్గరలో ఉన్న క్రీస్తు సంఘములను సందర్శించండి.

—డి. ఇజ్రాయిల్ రాజు, కొండుకుదురు.

---

సత్యవాక్కు మాస పత్రిక మీకు ఒకటికంటే ఎక్కువ కాపీలు అందుచున్న యెడల, మీ అడ్రెసు ప్రక్కన ఉన్న నంబర్లనుమాకు తెలియచేయండి. మాతో సహకరించండి.

## విమోచింపలేని దేవతలు
## *(Gods that Cannot Deliver)*

యూదా రాజైన అమజ్యా 2 దినవృత్తాంతములు 25వ అధ్యాయములో మనకు ప్రధానముగా కనబడుచున్నాడు. అతడు యేల నారంభించినప్పుడు 25 యేండ్లవాడు. అతడు తన 54 వ యేటవరకు యేలెను. అమజ్యా దేవుని చిత్తాన్ననుసరించి ప్రవర్తించా లనుకొనే వాడుగాని పూర్ణహృదయముతో అతడాయనను అనుసరింప లేదు. యేండ్లు గడుచుకొలదీ అమజ్యాయొక్క ఆత్మీయత కుంటుపడింది. అతడు క్రమేపీ విగ్రహారాధనలోనికి దిగి తన సృష్టికర్తను మహిమ పర్చుటలో విఫలుడయ్యాడు. అమజ్యా యెహోవాను అనుసరించుట మానివేసెనని 2 దినవృ 25:27 లో వ్రాయబడి యున్న విషాదకరమైన వాస్తవము. ఆ అధ్యాయము 14-16 వచనాల్లో అతని జీవితంలోని ఒక విషాదఘడియలను మనం చూడవచ్చును. అతడు ఎదోమీ యుల దేవతలకు నమస్కరించి వాటికి ధూపమువేసాడు. యెహోవా అతని యొద్దకు ప్రవక్తను ఒకనిపంపి "నీ చేతిలోనుండి తమ జనులను విడిపింప శక్తిలేని దేవతలయొద్ద నీవెందుకు విచారణ చేయుదువని" చెప్పి అమజ్యాను గద్దించాడు (2 దినవృ 25:15). రాజు ప్రవక్త యొక్క ఆలోచనను అంగీకరించ కుండినందున దేవుడతని నాశనము చేయ నుద్దేశించి యున్నాడని అతడతనికి చివరకు తెలియజేసాడు.

ఆత్మీయముగా దౌర్భాగ్యస్థితిలో యున్న వారినుండి యూదా సహాయాన్ని అభ్యర్థించడం బుద్ధిహీనతయే. అమజ్యా యొక్క బుద్ధి హీనతవలన లాకీషులో అతడు చంపబడెనని, అతని శవము యూదా పట్టణమందు పాతిపెట్టబడెనని 2 దినవృత్తాంతములు 25వ అధ్యాయము యొక్క ఆఖరి రెండు వచనములు తెలియజేయుచున్నవి.

### మనకు పాఠములు

ఈ లేఖన భాగమునుండి మనకు వర్తించు కొన్ని పాఠములను

గమనించుదము. అట్టి సంగతులు మనకు దృష్టాంతములుగ యుండు నట్లు వ్రాయబడెనని రోమా 15:4, 1 కొరింథీ 10:11 చెప్పు చున్నవి.

యెహోవా దేవుని పూర్ణహృదయముతో అనుసరింపకపోతే మేలు కలుగదని మొదట గమనించుదము. "మీరు నన్ను వెదకిన యెడల, పూర్ణ మనస్సుతో నన్నుగూర్చి విచారణ చేయునెడల మీరు నన్ను కనుగొందురు" అని యిర్మియా 29 : 13 లో ఆయన చెప్పు చున్నాడు. ఈ విషయంలో అమజ్యా విఫలుడయ్యాడు. అతని విశ్వాసం విభజింప బడినందున, అతని జీవితం పలువిధాలైనందున అతనికి శోధనలే సంభవించాయి (మత్తయి 6:22). ప్రభువుకు తమ్మును తాము అర్పించుకోలేనివారు శూన్యులుగానే అంతమౌతారు (2 తిమో 3:4).

రెండవదిగా ఈ లోకస్థులకు శాంతి సమాధానముల ననుగ్రహించని విగ్రహాలను ఆరాధించడం కేవలం బుద్ధిహీనత యని ఈ అధ్యాయం మనకు నేర్పుచున్నది.

ఏదోమీయులు యూదావారితో యుద్ధంలో ఓడిపోకుండా చేయలేని విగ్రహాలకు నమస్కరించడంలో అమజ్యా అసాధారణమైన అజ్ఞానాన్ని ప్రదర్శించాడు. దేవునికి ఘనత యిచ్చుట మాని రాజు అన్యుల విగ్రహాలకు నమస్కరించాడు. మానవజాతి యిదే పొరబాటును ఎన్నిసార్లు చేయడంలేదు! మనకు శాంతి ననుగ్రహించలేని ఐహిక భోగాలను మనం ఎన్నిసార్లు వెదకుట లేదు? లేఖనాలను పరిశోధించుట మాని ఈ లోకంనుండి సహాయంకొరకు ఎందుకు ఎదురు చూడాలి? (అపొ. కా. 17:11). సత్య వాక్యమును బోధించు మన సహోదరులను మానివేసి మతశాఖల నాయకుల నెందుకు మనం అభినందించాలి? అల నాడు దేవుడు అమజ్యాకు చెప్పినట్లే ఇప్పుడు మనము చెప్పుకోవాలి- "తమ జనులను విడిపింప శక్తిలేని దేవతలయొద్ద నీ వెందుకు విచారణ చేయుదువు?". తమ జనులను విమోచింపలేని దేవుళ్లను, దేవతలను నమ్మరాదు, పూజింపరాదు.

ఈ లోకం యిచ్చువాటి యంతటికంటే దేవుడు అత్యధికంగా ఇయ్య శక్తి గలవాడు (ఎఫెసీ 3:20).

అమజ్యా యొక్క సందర్భం-దేవుడు బయలుపరచిన సత్యాన్ని మానివేసి మానవుల సలహాలను పాటించడం మోసకరం అని మనకు బోధించుచున్నది. అన్నింటిలోను బైబిలునే మన మార్గదర్శిగా యుంచుకొనడం మంచిది. సత్యవాక్యములో మనం నిలిచి యున్న యెడల స్వాతంత్ర్యము, ప్రతిష్టత కలుగునని యేసుప్రభువే చెప్పాడు గదా (యోహాను 8:31-32; 17:17). దేవుని వాక్యజ్ఞానానికి బదులు ఈ లోకజ్ఞానాన్నే అనుసరించాలనే పొరబాటు మనం ఎన్నడు చేయకుందుముగాక.

మన సృష్టికర్తయైన దేవుని మనం ఎల్లప్పుడు ఆరాధించెదముగాక. ఆయన చిత్తాన్ని వెదకి కనుగొని ఆయన ఆజ్ఞలను మనస్సునందుంచుకొందముగాక.

—జానీ రామ్సే.

---

## క్రొత్తయేడు కానుక

"ఎవడైనను క్రీస్తు యేసునందున్న యెడల వాడు నూతనసృష్టి; పాతవి గతించెను. ఇవిగో క్రొత్త వాయెను" (2 కొరింథీ 5:17).

క్రొత్తసంవత్సరపు కానుక కదలివచ్చె
పాతసంవత్సరం నిన్నుండి పారిపోయె
నూతన జీవంబులో నిన్ను నడుపగోరె
చూపాడు క్రీస్తు. ఆబాట చూచికదులు
పాతబుద్ధులు మితిమీరి పాడుకొనియె
నూతనజీవంబు వెదకు నూతనమగుటకై
పాతిపెట్టు పాతకోతలన్ని పాపక్షమాపణకై
కాలమంత వ్యర్థముగ గడిపి కూలిపోతున్నావు
క్రైస్తవుడని చెప్పుకొనుచు క్రీస్తు నెరుగవు

ఒక్కటే పేరు క్రైస్తవులకు పెక్కు వెక్కడను లేవు
క్రైస్తవులనే పేరు చెప్పాలి, కొసరి పేర్లు ఒప్పవు
బాప్తిస్మంలేని బ్రతుకు భారం, వద్దు నీకాబరువు
బ్రతికి చేజాపు, జీవంవైపు భాగ్యశీలునివైపు
మార్పులేకపోతే మిగిలేది ఏడ్పు; మారు క్రీస్తువైపు
శుద్ధిచేయు ప్రతివానిపాపం క్రీస్తు పరిశుద్ధరక్తం
వాక్యబోధవిని, విశ్వాసంకల్గి, కోరుకో బాప్తిస్మం
హృదయద్వారం తెరచి వేచియుండు ప్రభునందు
నమ్మి బాప్తిస్మంపొందు, సొమ్మునీదగు పరమందు
కొర్నేలి కోరాడు, నపుంసకుడడిగాడు లూదియ పొందెనది
యిప్పుడు క్రీస్తులో వారున్నారు, శిక్షావిధిలేదు
సోదరా, నూతనయేడు కానుకగా కోరుకో రక్షణ"

—ఎ. ఇశ్రాయేలురాజు, కాకినాడ-2

---

## రచయితలకు మనవి

1. మీరు సత్యవాక్కుకు వ్రాయు వ్యాసములు సత్యవాక్యము ననుసరించి యుండాలి.
2. మీ వ్యాసములు రెండు టావులకు మించి యుండరాదు. కా తానికి ఒకప్రక్కనే దయచేసి వ్రాయండి, టావుకు 25 పం పంక్తులు మించి వ్రాయరాదు.
3. మీ వ్యాసములు సత్యవాక్కులో ప్రచురించడానికి వీలులేని యెడల వాటిని మీకు మేము తిరిగి పంపునట్లు మీ అడ్రసు వ్రాసి, స్టాంపులు అతికించిన కవరును మీ వ్యాసముతో పంపించ వలెను.
4. ఒకటికంటె ఎక్కువ వ్యాసములను పంపునపుడు ప్రతి వ్యాసము ఒక క్రొత్త కాగితంపై ఆరంభించండి.

5. మీ వ్యాసము యొక్క ఒరిజినల్ నే మాకు పంపవలెను. కార్బన్ కాపీలను పంపరాదు.

6. మీ వ్యాసములు క్రీస్తు నెరుగనివారికి, క్రీస్తు సంఘస్థులకు ప్రయోజనకరముగా యుండాలి. ముఖ్యముగా మీరు నమ్మకమైన క్రీస్తు సంఘస్థులై యుండాలి.

—మేనేజింగ్ ఎడిటర్.

---

## భూమి మీద సమాధానమా?

### *( Peace on Earth )*

యేసుప్రభువు జన్మించుటకు 800 సంవత్సరముల పూర్వము క్రీస్తు సమాధానకర్తయగు అధిపతి యని పిలువబడునని ప్రవక్తయైన యెషయా ప్రవచించాడు (యెష 9:6). క్రీస్తు జన్మను ప్రకటిస్తూ దూతలు, "సర్వోన్నతమైన స్థలములలో దేవునికి మహిమయు ఆయన కిష్టులైన మనుష్యులకు భూమిమీద సమాధానమును కలుగుగాక" యని పాడారు (లూకా 2:14).

అయితే 2000 సంవత్సరములు గడచిపోయినను లోకంలో కలహాలు, యుద్ధాలు ఇంకా యున్నాయి. అనేకులు శాంతికొరకైన ఒడంబడికలమీద సంతకాలు పెడతారు గాని అతి త్వరలో అవి పెడత్రోవ పడ్తాయి. శాంతి సమాధానాలను గూర్చి చేయబడిన వాగ్దానం యేమయ్యింది?

దానికి జవాబు యేసు, యోహాను 14:27లో చెప్పిన మాటల్లో యున్నది: "శాంతి మీ కనుగ్రహించి వెళ్ళుచున్నాను; నా శాంతినే మీ కనుగ్రహించుచున్నాను; లోకమిచ్చునట్టుగా నేను మీ కనుగ్రహించుటలేదు". యేసు యిచ్చు శాంతి లోకసంబంధమైనదిగాని, రాజకీయమైనదిగాని కాదు. అది యుద్ధ విరమణకాదు. అది ఆత్మీయ సమాధానము, సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము (ఫిలిప్పీ 4:7).

పాపంవలన మానవుడు దేవుని శత్రువయ్యాడు. అయితే మానవుని తనతో సమాధానపర్చుకొని పాపమువలన కలిగిన శత్రుత్వాన్ని సంహరించాలనే దేవుడు ఎల్లప్పుడు కోరాడు. యిది క్రీస్తు సిలువపై పాపప్రాయశ్చిత్తాన్ని జరిగించగా సంభవించింది. "క్రీస్తు సిలువ రక్తముచేత సంధిచేసి, ఆయన ద్వారా సమస్తమును... తనతో సమాధానపరచుకొనవలెనని తండ్రి అభీష్టమాయెను." (కొలస్స 1:20).

క్రీస్తులో యుండుటవలన ఒకడు దేవునితోను, సోదర క్రైస్తవులతోను సమాధానము కలిగియుండగలడు. క్రీస్తులోయున్న వివిధ జాతుల వారిమధ్య ద్వేషము యేమీ వుండదు (ఎఫెసీ 2:11, 12; గలతీ 3:27-29). క్రీస్తులో యున్నవారు "తమ ఖడ్గములను నాగటి నక్కులుగాను, తమ యీటెలను మచ్చుకత్తులుగాను సాగగొట్టుదురు" (యెష 2:4).

నిజంగా యేసు సమాధానకర్తయగు అధిపతియే. ఆయనద్వారా మనం దేవునితో సమాధానపర్చబడ్డాము (2 కొరింథి 5:18). అంతే కాదు ఆయనలో యథార్థమైన శాశ్వత శాంతి ననుభవించగలము!

---

Regd. No. H/KD-45/KD.H.O.

*From*
SATYA WAKKU
P.O. Box. 80
KAKINADA-533 001

To

..........................................

..........................................

..........................................

..........................................